వికారాబాద్, జూలై 18 : వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ స్పష్ట మైన హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజులా రమేశ్ తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని స్పీకర్‌కు గురువారం ఆమె వినతి పత్రం అందజేశారు. స్పీకర్ సానుకూలంగా స్పందించారని తెలి పారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

తాండూరు రూరల్, జూలై 18 : తాండూరు మండలం, చిట్టిఘనాపూర్ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి, బదిలీపై వెళ్లిన హెచ్ఎం కిష్టప్ప, భాను, బాల్ రాజ్‌లను గ్రామ మాజీ సర్పంచ్ మంజులాగౌడ్, వెంకట్‌రాములుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రవి పటేల్‌లతోపాటు పలువురు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సిరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు

## కాలువను కబ్జా చేసిన వారిపై చర్యతీసుకోవాలి

కాలువను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఈ మాధవీలత, నాయకులు

ధారూరు, జూలై 18; మిషన్ కాకతీయ కాలువను కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని వికారాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్ల నందు అన్నారు. గురువారం ధారూరు మండల పరిధిలోని కొండాపూర్‌కలాన్ లో కబ్జాకు గురైన కాలువను ఇరిగేషన్ ఏఈ మాధవీలత , నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువ ను కబ్జా చేసిన వారికి నోటిసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఈ నెల 25 నుంచి వ్యాక్సినేషన్

కులకచర్ల, జూలై 18 : చిన్నారుల్లో మెదడు వాపు వ్యాధిని అరికట్టేందుకు ఈ నెల 25 నుంచి ఆగస్టు 15 వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కులకచర్ల మండల వైద్యాధి కారి డాక్టర్ వాజిహుద్దీన్, డాక్టర్ మాధురి తెలిపారు. 9 నుంచి 15 సంవత్సరాల విద్యార్థు లకు ఈ వ్యాక్సిన్ వేయించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాక్సిన్ ఇవ్వడా నికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జ్వరం, తలనొప్పి, శక్తి లేకపోవడం, విరే చనాలు, తీవ్రమైన కండరాల నొప్పి వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. పిల్లల్లో మెదడు వాపు వ్యాధి నివారణకు ఈ వ్యాక్సిన్ వేయిస్తున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఎంఈవో అబీబ్ హైమద్, సీహెచ్‌వో చంద్రప్రకాశ్, డాక్టర్ ప్రశాంతి, సూపర్ వైజర్లు యాదమ్మ, విజయలక్ష్మి, డాక్టర్ మనీశ్‌కుమార్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశావర్కర్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్పల్లి, జూలై 18 : మండల కేంద్రంలో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఏఎస్సై మల్లేశం మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, అపరిచితులతో పంచుకోవద్దని, ఫోన్‌లో ఓటీపీ, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు.. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు

# హామీలన్నీ నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పాలనలో రైతులకు పెద్దపీట
- ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి

పెద్దేముల్ : సీఎం సందేశాన్ని వింటున్న నాయకులు, రైతులు

బషీరాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని

తాండూరు, జూలై 18: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిని హామీలను నెరవేరుస్తామని తాం డూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభు త్వం రైతులకు రుణమాఫీ చేయడంతో తాండూరు నియోజకవర్గంలోని తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధి లోని రైతు వేదికల్లో సీఎం రేవంత్‌రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పరని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రత్యేక పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. రైతు లను రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. తాండూరు అభివృద్ధికి కూడ ప్రత్యేక నిధులు తీసుకొచ్చి పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, రైతులు పాల్గొన్నారు.

**బషీరాబాద్:** ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రూ. 2లక్షల రుణమాఫీ చేసినట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేం ద్రంలోని రైతువేదికలో రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేసి రైతు కుటుంబాల్లో ఆనం దాలు నింపారని, రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 11.50లక్షల మంచి రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ డబ్బులు జమకానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీ ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంకట్‌రారెడ్డి, అజయ్‌ప్రసాద్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుధకర్‌రెడ్డి, చందర్, వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

**పరిగి:** పరిగి మండలం గడిసింగాపూర్‌లోని రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. రూ.2లక్షల వరకు పంట రుణాల మాఫీ ద్వారా లక్షలాది మంది రైతులకు మేలు చేకూరుతుందని పేర్కొ న్నారు. అంతకుముందు రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సందేశాన్ని రైతులు విన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, మండల వ్యవసా యాధికారి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

**పూడూరు:** పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పూడూరు మండల మన్నెగూడ చౌరస్తా నుండి బైక్ ర్యాలీగా పూడూరు రైతు వేదికకు చేరుకొని రుణ మాఫీ పై ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సుధీర్, పీఏసీఎస్ చైర్మన్ సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.సురేందర్,ఆనందం, రఘునాథ్‌రెడ్డి, పెంట య్య, అజీంపాటేల్,శ్రీనివాస్‌గుప్త,ఎండి.శకీల్, శ్రీనివాస్, అబ్బాస్ పాల్గొన్నారు.

**దోమ:** రుణమాఫీ రైతులకు వరం వంటిదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రూ. లక్ష లోపు రుణం పొందిన 3033 మంది రైతులకు రుణ విముక్తి కలిగిందన్నారు. పొరపాట్లు ఏమైనా జరిగి రుణమాఫీ అందని రైతులకు సైతం సరి చేసే ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందన్నారు.మిగిలిన రైతులకు మరో రెండు దఫాల్లో రుణ విముక్తి కలిగిస్తామన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి,సీనియర్ నాయకులు యాదవరెడ్డి, రాంచం ద్రారెడ్డి, రాఘవేం దర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,బంగ్ల యాదయ్యగౌడ్,యువ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు,అధికారులు ఏవో ప్రభాకర్‌రావు,తహసీల్దార్ పురుషోత్తం,ఎంపీడీవో మహేశ్‌బాబు, ఏఈవోలు ,రైతులు పాల్గొన్నారు.

**పెద్దేముల్:** రైతు రుణమాఫీతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పెద్దేముల్ మండల మాజీ జెడ్పీటీసీ ధారాసింగ్, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ పి.నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారులు సీఎం రేవంత్ రెడ్డితో ఏర్పాటు చేసిన వీడి యో కాన్ఫరెన్స్‌లో పాల్గొని, విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల్లో రైతులకు,ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొంటుందని, మం డలం లో 1910 మంది రైతులకు రూ.11 కోట్ల 19 లక్షల 18 వేల 949 రూపా యలను రైతు రుణమాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** రైతు వేదికలో నిర్వహించిన సీఎంతో ముఖాముఖి కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఏవో అనురాధ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు. రూ.లక్షలోపు రుణామాఫీ డబ్బు లు జమకాని రైతులు ఆధార్‌కార్డు, పాస్‌బుక్‌లను ఇవ్వాలని ఏవో సూచించారు.

**కులకచర్ల:** లక్షలోపు రుణాలు మాఫీ అయిన రైతులు పుట్టపహాడ్ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కులకచర్ల మండల వ్యవసాయాధికారి వీరస్వామి ఆధ్వర్యంలో టీవీని ఏర్పాటు చేసి సీఎం ప్రసంగాన్ని రైతులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, మాజీ ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కుమ్మరి స్వామి పాల్గొన్నారు.

**కొడంగల్:** పర్సాపూర్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఏడీఏ శంకర్‌రాథోడ్‌తో పాటు వ్యవసాయాధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు రూరల్:** తాండూరు మండలం, అంతారం గ్రామంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రవీందర్‌గౌడ్, తహసీల్దార్ తారాసింగ్, వ్యవసాయాధికారిణి రజిత, పలువురు రైతులు, తదితరులు ఉన్నారు.

## పాత ఇరిగేషన్ కార్యాలయ స్థలాన్ని జూనియర్ కళాశాలకు అప్పగించండి

పెద్దేముల్, జూలై 18: పాత ఇరిగేషన్ కార్యాలయంలో ఉన్న సామగ్రిని తొలగించి, శిథిలావస్థకు చేరిన గోడలను కూల్చి వేసి ఆ స్థలాన్ని పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కళాశాల పూర్వ విద్యార్థులు గురు వారం కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులుకి వినతి పత్రాన్ని అందించారు.ఈ సం దర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాత ఇరిగేషన్ కార్యాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆనుకొని ఉందని, ఆ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో కంపచెట్లు ఏపుగా పెరిగాయన్నారు.దీంతో కళా శాలలోకి ప్రతి రోజు పాములు, క్రిమికీటకాలు వస్తుండటంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీలైనంత త్వరగా ఇరిగేషన్ అధికారులు పాత ఇరిగేషన్ కార్యాలయంలోని సామగ్రిని ఖాళీ చేయించి, శిథిలమైన భవనం గోడలను కూల్చివేసి జూనియర్ కళాశాలకు ఆస్థలాన్ని అప్పగిస్తే విద్యార్థులకు క్రీడా మైదానంగా ఉపయోగపడుతుందని,ఆ దిశగా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకొనేలా కళా శాల సిబ్బంది వారిపై ఒత్తిడి పెంచాలని పూర్వ విద్యార్థులు వినతి పత్రంలో పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వవిద్యార్థులు బాల్ రాజ్, గోపాల్, నర హరీ, మల్లేశం, పరశురాం, రాజు, మల్లేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న పెద్దేముల్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు

# అధ్వాన్నంగా సంకిరెడ్డిపల్లి రోడ్డు

తాండూరు రూరల్, జూలై 18: తాండూరు మండలంలోని సంకి రెడ్డిపల్లి రోడ్డు అధ్వాన్నంగా మారింది. జినుగుర్తి-సంకిరెడ్డిపల్లి గ్రామా ల మధ్య ఉండే రోడ్డు గుంతలమయంగా మారింది. ఉన్న బీటి రోడ్డు కాస్తా మట్టిరోడ్డుగా దర్శనమిస్తోంది. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడ్డాయి. వాహనాల రాకపోకలు తీవ్ర ఆటంకం ఏర్పడు తోంది. రాత్రి పూట ద్విచక్రవాహనదారులు ఇబ్బం దులకు గురవుతు న్నారు. పెద్దేముల్ మండలంలోని హన్మపూర్ - జినుగుర్తి వరకు గల రోడ్డు కూడా గుంతలుగా ఏర్పడింది. గుంతలుగా ఏర్పడిన రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాఠశాలలో పనుల పరిశీలన

బొంరాస్‌పేట, జూలై 18 : మండలంలోని బుర్రితండా ప్రాథమిక పాఠశాలను ఎంపీ డీవో వెంకన్‌గౌడ్ గురువారం సందర్శిం చారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ రకాల పనులను ఆయన పరిశీలించారు. విద్యా ర్థుల సంఖ్యను, మధ్యాహ్న భోజన పథకం అమలును అడిగి తెలుసుకున్నారు. కార్య క్రమంలో హెచ్ఎం సంతోష, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

కడా కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న విద్యార్థులు

కొడంగల్, జూలై 18: బొంరాస్‌పేట మండలంలోని ఎన్కెపల్లి గ్రామా నికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు గురువారం స్థానిక కడా కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామం నుంచి దాదాపుగా వందమందికి పైగా విద్యార్థులు చదువుకోవడానికి కొడంగల్, తాండూరుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఆటోలో వెళ్లా లంటే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, దాంతో కొడంగల్‌కు కాలినడకన చేరుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, గ్రామానికి బస్సు ఏర్పాటు చేస్తే..ప్రభుత్వ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొంటామని కోరారు.

## తెరుచుకోని పశువైద్యశాల

బొంరాస్‌పేట, జూలై 18 : మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు గురువారం తాళం వేయడంతో వివిధ గ్రామాల నుంచి వైద్యం కోసం వచ్చిన రైతులు వెనుదిరిగారు. మండలంలోని బోడబండతండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ తన మేకపిల్ల అనారోగ్యం బారిన పడడంతో గురు వారం బొంరాస్‌పేటలోని పశు వైద్యశాలకు తీసుకుని వచ్చాడు. తీరా అక్కడ వైద్యశాలకు తాళం వేసి ఉండడంతో వైద్య సిబ్బందికి ఫోన్ చేశాడు. అయినా అధికారులు స్పందించలేదని వాపోయాడు. మూగ జీవాలకు వైద్యం అందించే సిబ్బంది అందుబాటులో సకా లంలో వైద్య అందడం లేదని అధికారులు స్పందించి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరాడు.

## దోమల నివారణతో వ్యాధులకు అడ్డుకట్ట

దోమల నివారణ మందు పిచికారి చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్

పరిగి, జూలై 18: దోమల నివారణతో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అడ్డుకట్ట వేయవచ్చని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. గురువారం పరిగి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించడం తోపాటు మురికినీటి గుంటలో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరా లలో మురికినీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. నిలువ ఉండే నీటిలోనే దోమలు గుడ్లు పెడతాయని, వర్షపు నీరు సైతం పాత సామగ్రిలో ఉండకుండా ఎప్పటికపుడు పారవేయాలన్నారు. నీరు నిలువ ఉండే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్‌తో దోమల నివారణ చేపట్టవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటయ్య, హెల్త్ ఆఫీసర్ వెంకన్న, కౌన్సిలర్ మునీర్, కో-ఆప్షన్ సభ్యులు శేఖర్, నాయకులు నరేశ్, హెల్త్ అసిస్టెంట్ రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఐఐటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

బొంరాస్‌పేట, జూలై 18 : దుద్యాల మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఐటీల్లో సీట్లు సాధించి తమ సత్తా చాటారు. మండలం లోని పోలేపల్లి గ్రామానికి చెందిన నందిగామ నారాయణ, సునీత దంపతుల కుమార్తె వైష్ణవి ఐఐటీ హైదరాబాద్‌లో మెకానికల్ ఇంజి నీరింగ్‌లో సీటు సాధించారు. 10వ తరగతి వరకు పరిగిలోని ప్రైవేటు పాఠశాలలో, హైదరాబాద్‌లోని నారాయణ కళాశాలలో ఇంటర్ చది వారు. అదేవిధంగా మండల పరిధిలోని రక్తమైసమ్మతండాకు చెందిన జాదవ్ అర్జున్ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు సాధించాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన అర్జున్ దుద్యాలలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాడు. తండ్రి రామునాయక్ ఇటుక బట్టీలో పని చేస్తూ కుమారుడిని చదివించాడు. తండ్రి కష్టాన్ని వమ్ము చేయ కుండా అర్జున్ కష్టపడి చదివి ఐఐటీలో సీటు సాధించాడు. ఈ సందర్భ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**OLD AGE HOME**

★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

**WANTED**

★ Wanted Cinema Manager to work in our Asian Sri Laxmi Mahal, Tandur. Cinema Experience needed. Salary best in Industry.
NT-Swamy

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**బహిరంగ ప్రకటన**

శ్రీ వాసవీ డెవలపర్స్ రిజిస్టర్డ్ ఫరమ్ నెం. 1244/2018, మేనేజింగ్ పార్టనర్ శ్రీ తోట రాంబాబు, తండ్రి: చంద్రయ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 11-15-71, రోడ్ నెం. 2, డాక్టర్స్ కాలనీ, కొత్తపేట, సరూర్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం గారి సూచనల మేరకు...

నా క్లయింట్ శ్రీ తోట రాంబాబు, తండ్రి: చంద్రయ్య గారు తేదీ: 17-07-2024 రోజున శ్రీ వీరబొమ్మ రామనాథం, తండ్రి: నరసింహ్మ అలియాస్ నర్సింహ్మలు, వయస్సు: 75 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: 2-287/1, టి.ఆర్.ఆర్. టౌన్‌షిప్, మీర్‌పేట గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం గారి యొక్క స్వంత వ్యవసాయ భూమి సర్వే నెం. 334/ఈ, కుర్మిద్ద గ్రామం, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లాలో (దిగువ షెడ్యూల్‌లో చూపబడిన ఆస్తిని) ఎకరములు 0.27 (ఇరవై ఏడు గుంటలు మాత్రమే) కొనుటకు నిర్ణయించుకొని, అట్టి భూమికి ధర నిర్ణయించుకొని నా క్లయింట్ బయానాగా తేదీ: 17-07-2024 రోజున కొంత డబ్బు చెల్లించియున్నారు. సదరు భూమి విక్రయంపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్ననూ, ఆక్షేపణలు ఉన్ననూ ఈ ప్రకటన వెలువడిన ఒక వారం రోజులలోపు తగు ఆధారాలతో దిగువ తెల్పిన అడ్రస్‌నందు సంప్రదించగలరు. లేనియెడల ఇట్టి విక్రయం అమలు జరుగును.

**షెడ్యూల్ ఆస్తి:** వ్యవసాయ భూమి సర్వే నెం. 334/ఈ, కుర్మిద్ద గ్రామం, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోగల ఎకరములు 0.27 (ఇరవై ఏడు గుంటలు మాత్రమే). **హద్దులు:** తూర్పు: ఇతరుల వ్యవసాయ భూమి సర్వే నెం. 334 భాగం, పడమర: ఇతరుల వ్యవసాయ భూమి సర్వే నెం. 333 భాగం, ఉత్తరం: ఇతరుల వ్యవసాయ భూమి సర్వే నెం. 334 భాగం, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి సర్వే నెం. 334 భాగం.

**Sd/- CH.PAANDU RANGA, Advocate**
Flat No. 202, Siri Enclave, Siri Nagar Colony, L.B.Nagar, Hyderabad-500 074,
**Mobile No. 9866724915.**
Email: paanduranga.ch@gmail.com

## ముగిసిన రాధాకిషన్‌రావు కస్టడీ

నాంపల్లి కోర్టులు, జూలై 18 (నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ పోలీసులు పీటీ వారెంట్‌పై అరెస్టు చేసిన కేసులో నిందితుడి రెండురోజుల కస్టడీ గురువారంతో ముగిసింది. దీంతో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చారు. మరో ఏడు రోజుల పాటు పోలీసు కస్టడీని పొడిగించాలని అధికా రులు పిటిషన్ దాఖలు చేశారు. నిందితుడి తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేసిన తర్వాత కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తూ కోర్టు ఉత్త ర్వులు జారీ చేసింది. నిందితుడిని 22 వరకు జ్యుడీషియల్ కస్టడీకి ఆదేశించారు. నిందితుడిని పోలీసులు చంచల్‌గూడ జైలు కు తరలించారు. కస్టడీ సమయంలో నింది తుడు తమకు సహకరించలేదని, మరో ఏడు రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## యూ ట్యూబర్ ప్రణీత్ హన్మంతుపై ఎన్డీపీఎస్ యాక్టు

నాంపల్లి కోర్టులు, జూలై 18 (నమస్తే తెలంగాణ) : తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై అసభ్యకరమైన కామెంట్లు పోస్టు చేసిన యూట్యూబర్ ప్రణీత్ హన్మంతుపై నమోదైన కేసు లతో పాటు ఎన్డీపీఎస్ యాక్ట్‌ను (మత్తు పదార్థాల చట్టం-1985) సైబర్‌క్రైం పోలీసులు జోడించారు. నిందితుడి నుంచి సేకరించిన శాంపిల్స్‌లో మత్తు పదార్థం (గంజాయి) సేవించిన ఆనవాళ్లు ఉన్నట్టు అధికారులు రిపోర్టును సేకరించారు. నింది తుడిపై 67-బీ ఐటీ యాక్టు, పోక్సో యాక్టుతో పాటు 79, 294 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు కాగా.. తాజాగా ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక ఆధారంగా ఎన్డీపీఎస్ యాక్టును కూడా చేర్చారు. పోక్సో యాక్టు ప్రకారం ఈ కేసును ప్రత్యేక పోక్సో జిల్లా కోర్టుకు బదిలీ చేశారు. మూడు రోజుల కస్టడీకి అప్పగిం చాలని అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై నిందితుడి తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేశారు.
కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని నిందితుడి తరపు న్యాయవాది కోరడంతో.. విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తూ పోక్సో కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాఖలు చేసిన ఫోరెన్సిక్ రిపోర్టుతో పాటు ఎన్డీపీ ఎస్ యాక్టును జోడించినట్టు తెలిపిన పిటిషన్‌ను కోర్టు అంగీక రించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న డల్లాస్ నాగేశ్వర్ రావు, బుర్రా యువరాజ్, సాయి ఆదినారాయణలు ప్రస్తుతం పరారీలో ఉండటంతో వారి ఆచూకీ కోసం నిందితుడి నుంచి అధికారులు సమాచారాన్ని సేకరించనున్నారు.
డార్క్ కామెడీ ' పేరుతో ఓ తండ్రి- కూతురు వీడియోపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సినీ హీరోలు సాయిధరమ్ తేజ్, మంచు మనోజ్, విశ్వక్‌సేన్, కార్తికేయ, సుధీర్‌బాబు స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవా లని మెసేజ్‌ల ద్వారా కోరడంతో ఈ కేసు పట్ల అందరి దృష్టిసా రించారు. రిటైర్డు ఐఎఎస్ అధికారి తనయుడిగా ప్రణీత్ యూ ట్యూబ్ కంటెంట్ క్రియేటర్లలో ప్రముఖుడు కావడంతో అత్య ధిక అభిమానులను సొంతం చేసుకున్నట్లు కస్టడీ పిటిషన్‌లో పేర్కొన్నారు.

### 'ఎన్ఐఓఎస్' పరీ